

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 23 మే 2025 పేజీలు 8


### గ్రామాలలో బాల్య వివాహాలపై

# అవగాహన కల్పించాలి

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి**





వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 22 ) : మారు మూల గ్రామాలలో ఉన్నటువంటి పిల్లలకు బాల్య వివాహలపై అవగాహన కలిపిస్తు న్యాయం జరిగేలా చూడాలనే ఉద్దేశ్యం తో "బాల అదాలత్" కార్యక్రమాన్ని జిల్లా లో మొట్ట మొదటి సారిగా చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. గురువారము మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి "బాల అదాలత్" కార్యక్రమం పై బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. మిగతా 2లో

### పేదలందరికి

# ఇందిరమ్మ ఇండ్లు

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 22) : ప్రజాప్రభుత్వం ఇళ్లులేని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వద్యేయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. చేవెళ్ల మండలంలోని సింగప్పగూడ, చేవెళ్ల పట్టణంలోని సీపీఐ కాలనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మిగతా 2లో



# దర్గాగా చెరువు కాలువ స్థలం కబ్జా



- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- గతంలో కూల్చివేసిన స్థలంలోనే మళ్లీ నిర్మాణం
- అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని కాలనీ వాసుల వినతి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 22) ఆమనగల్లు పట్టణంలోని టీచర్స్ కాలనీలోని సర్వే నెంబర్ 669/ ఆ లో సుర సముద్రం చెరువు కాలువ(నాలా) స్థలం దర్గాగా కబ్జాకు గురైన పట్టించుకునే నాధుడు లేదని కాలనీవాసులు వాపోతున్నారు. మిగతా 2లో

### రైతులు తెచ్చిన ధాన్యంను నిలువ ఉంచకుండా

# మిల్లింగ్ చేసిన బియ్యాన్ని వెంటనే ఎఫ్‌సిఐకి తరలించాలి...

**- మార్కెట్ బిల్డింగ్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - పరిగిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



పరిగి. మేజర్ న్యూస్ (మే 22) రైతులు తెచ్చిన ధాన్యం ను ఎక్కువ నిలువ ఉంచకుండా మిల్లింగ్ చేసిన బియ్యాన్ని వెంటనే ఎఫ్ సి ఐ కి తరలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మిల్లర్లకు సూచించారు. మిగతా 2లో

# చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం





కందుకూరు, మేజర్ న్యూస్ ( మే 22): కందకూరు మండలంలోని కొత్తగూడ పంచాయతీ పరిధిలో సున్నం చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించారు. గురువారం సీఎస్ఆర్ అమెజాన్ వెబ్ సర్వీసెస్ సంస్థ నిధులతో చెరువును సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. 246 ఎకరాల ఆయకట్టు ఉన్న చెరువును నెలరోజుల పాటు కట్ట వెడల్పు, అలుగు కట్టడం, చెరువు కట్టకు రాతి కట్టడం వంటి పనులను చేపట్టారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో అమెజాన్ ప్రతినిధులు ఆదిత్య చౌదరి, తాతాజీ, ప్రసాద్, సురేష్, ఇరిగేషన్ అధికారులు జగదీశ్వర్,హబీబ్, ఎంపీడీ ఓ,గ్రామ ప్రత్యేక అధికారి సరిత, మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి,బొక్క మాధవరెడ్డి, రావిచెట్టు యాదయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లా లోపిల్లల సమస్యలు మరియు బాల్య వివాహాలను అరికట్టేందుకు పిల్లలకు వారి తల్లిదండ్రులకుప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పూర్తి అవగాహనా కలిపించాలని, జిల్లలో రెవెన్యూ ,పోలీస్, విద్యా, ఆరోగ్య, వెల్ఫేర్, అన్ని శాఖ ల సమన్వయము తో ముందు కేల్లాలని, జూన్ నెలలో బాల అదాలత్ కార్యక్రమము ఉంటుందని, అందుకు అందరు అధికారులు ముందస్తు ప్రణాలికల తో సిద్దంగా ఉండాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి వచ్చే నెలలో మూడో వారంలో నిర్వహించబోయే "బాల అదాలత్ కార్యక్రమం" గురించి కమిషన్ చైర్పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి వివరించారు. పిల్లలకుఆరోగ్యము మరియు విద్య ముఖ్యమైనవనీ, వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వాటి నివారణకు తదుపరి కార్యాచరణ మరియు బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇక్కడ సమన్వయంతో ఈ కార్యచరణ రూపొందించుకోవాలని, బాలల పరిరక్షణ కమిటీలు బలోపేతం చేయాలని కమిషన్ సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లాలో ఐ సి డి ఎస్ మరియు బాలల పరిరక్షణ విభాగం సేవలు గురించి జిల్లా సంక్షేమ అధికారిని జయసుధ పవర్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. జిల్లాలోని అనాధ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చేలా చూడాలని కలెక్టర్ గారికి కమిషన్ సభ్యులు అపర్ణ కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొంరాస్ పెట్ మండలాన్ని పై లేట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, వైకల్యం గల పిల్లలను గుర్తించి , చికిత్స కు గుర్తించడం జరిగిందని కమిషన్ సబ్యులకు వివరించారు. పాక్సో మరియు బాల్య వివాహ బాధిత బాలికలకు ప్రత్యేక గృహము ,వసతి సదుపాయాలుకల్పించే విదంగా చూడాలని కోరారు. గ్రామాలలో ఉండే అలాగే విద్య హక్కు చట్టంపై మరియు ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వెంకటేశం కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమం పై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే నెల మూడో వారంలో కార్యక్రమం కార్యచరణ సిద్ధం చేసుకోవాలని వివిధ శాఖల అధికారులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించారు. తదుపరి జిల్లా లోని శిశు గృహమును కమీషన్ సబ్యులు సందర్శించి , అక్కడి వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు అపర్ణ, చందన , సరిత, వచన్ కుమార్, వందనగౌడ్, ప్రేమలత అగర్వాల్,అదనపు కలెక్టర్ సుధీర్, , సి డబ్ల్యూ సి చైర్మన్ వెంకటేశం,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు ,జిల్లా బాల పరిరక్షణ విభాగం అధికారులు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి, మరియు భరోసా సిబ్బంది , బి ఆర్ బి కోఅర్డి నేట్టార్ , సి డి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# దర్గాగా చెరువు కాలువ స్థలం కబ్జా





**మొదటిపేజీ తరువాయి...** కాలనీ వెంచర్ లో కాలువ పక్కన ప్లాట్ కొనుగోలు చేసిన వ్యక్తి కాలువ స్థలాన్ని కబ్జా చేసి సిమెంటు పలకలతో నిర్మాణం చేపడుతున్నట్లు వారు వివరించారు. ఇదే స్థలాన్ని గతంలో అదే ప్లాట్ యజమాని కబ్జాకు పాల్పడగా తాము మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కార్యాలయ సిబ్బంది నిర్మాణాన్ని కూల్చివేశారని వారు తెలిపారు. చెరువు కాలువ ద్వార రైతుల పంట పొలాలకు సాగు చేసుకునేందుకు నీరువెళ్తుందని వారు వివరించారు. కాలువ స్థలం ఆక్రమణకు గురైతే నీరు కాలనీలోకి చేరే ప్రమాదం ఉండడమే కాకుండా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని, పొలాలకు నీరు వెళ్లే పరిస్థితి ఉండదని వారు పేర్కొన్నారు. సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణం తొలగించి కాలనీ వాసులకు రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు – మున్సిపల్ కమిషనర్ శంకర్ ఆమనగల్లు మునిసిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. టీచర్స్ కాలనీ లోని సమస్య తన దృష్టికి వచ్చిందని నిర్మాణాన్ని తొలగించాలని సిబ్బందిని ఆదేశించాను. నిబంధనలు అతిక్రమిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు.

### రైతులు తెచ్చిన ధాన్యంను నిలువ ఉంచకుండా

## మిల్లింగ్ చేసిన బియ్యాన్ని వెంటనే ఎఫ్‌సిఐకి తరలించాలి...

**మొదటిపేజీ తరువాయి...** పరిగి మండల పరిధిలోని వెంకట సాయి రైస్ మిల్ ను గురువారము జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యం ను ఎక్కువ నిలువ ఉంచకుండా మిల్లింగ్ చేసిన బియ్యాన్ని వెంటనే ఎఫ్ సి ఐ కి తరలించవలసిందిగా ఆదేశించారు. అనంతరం పరిగి లో గల డిఎం సిఎస్ గోదాముని కలెక్టర్ ఆకస్మికతనికి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ గోడౌన్లలో వరి ధాన్యాన్ని నిల్వ చేయవలసిందిగా ఏసీఎస్ఓ టోక్య నాయక్ డీసీఎంఎస్ రాము కు ఆదేశాలిచ్చారు. అనంతరం పరిగిలో గల ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ పరిశీలించారు. మార్కెట్లో గల బిల్డింగును పరిశీలించి వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయవలసిందిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డికి ఆదేశించారు. కలెక్టర్ గారితో పటు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఏసీ ఎస్ ఓ టోక్య నాయక్. డిసిఎంఎస్ రాము, తహసిల్దార్ ఆనందరావు. మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి . తదితర అధికారులుపాల్గొన్నారు.

### మాస్టర్ డిగ్రీ పొందిన కొలన్ బాంధవి రెడ్డికీ అభినందనలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(మే 22): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి కుమార్తె కే ఎం ఐ టి లో బీటెక్ పట్టా పొందినందుకు కోలన్ భాంధవి రెడ్డిని అభినందించారు. కొలన్ బాంధవీ రెడ్డి కే ఎం ఐ టిలో బీటెక్ పూర్తి చేసి ఉన్నత విద్య కోసం అమెరికా దేశం వెళ్లి న్యూ జెర్సీ రాష్ట్రంలోని స్టీవెన్స్ యూనివర్సిటీలో మాస్టర్ పూర్తిచేసే పట్టా పొందిన సందర్భంగా భాగ్య లక్ష్మిరెడ్డి ( వినాయక లడ్డు గ్రహీత ) కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... తమ కుమార్తె ఎంఎస్ పట్టా పొందిన సందర్భంగా సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు బంధుమిత్రులు దేవుడి ఆశీస్సులతో ముందుకు సాగాలని కోరుకుంటూ భగవంతుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఇది తన కుటుంబానికి ఎంతో గర్వకారణమన్నారు.

### పేదలందరికి

# ఇందిరమ్మ ఇండ్లు

**మొదటిపేజీ తరువాయి...** ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, మార్కెట్‌కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, వెంకటేశంగుప్తా, గోపాల్‌రెడ్డి, జహంగీర్, శంకర్, కేసారం శ్రీనివాస్, నాయకులు పడాల ప్రభాకర్, టేకులపల్లి శ్రీనివాస్, అలీ, పాండుగౌడ్ తదితరులు ఉన్నారు.

# డి జీ పి జితేందర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న మీర్ పేట్ ఎస్సై సుధాకర్



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 22): మీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు అరుదైన గౌరవం దక్కిందిని మీర్ పేట్ పోలీస్ సిబ్బంది కొనియాడారు. మీర్ పేట్ పీఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ కప్పాటి సుధాకర్ అత్యధిక కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 2024 సంవత్సరానికి సదురు లక్డికాపూల్ డి జి పి కార్యాలయం నందు డి జీ పి జితేందర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్ ఐ అవార్డు ప్రశంసా పత్రాన్ని మీర్ పేట్ ఎస్ ఐ కప్పాటి సుధాకర్ కు అందజేశారు. అవార్డు అందుకున్న ఎస్సై సంతోషంతో ఆనందం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, స్వాతి లక్రా తదితర పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

### వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన

# విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహించాలి

○ రైతులకు విత్తనాల కొనుగోలుపై సూచనలు ○ లైసెన్స్ గల డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి ○ ఏవో కుమరయ్య



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 21:-** తాండూరు మండల పరిధిలోని వ్యవసాయ రైతులు లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద నుంచే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు రైతులు కొనుగోలు చేసే ముందు పలు జాగ్రత్తలు వహించాలని ఈ విధంగా సూచనలు చేశారు.

వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్తవహించాలి. విత్తనాల కొనుగోలు సమయంలో ఈ క్రింది **సూచనలు పాటించగలరు:**

1.లైసెన్స్ గల డీలర్ల వద్ద నుంచే కొనుగోలు చేయండి.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయండి

2. అనుమతులు ఉన్న డీలర్ దగ్గర కొన్న విత్తనాల బిల్ తీసుకోవడం తప్పనిసరి.తెలియని అనుమతులు లేని డీలర్ల వద్ద విత్తనాలు కొనవద్దు. కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి. బిల్ పై డీలర్ మరియు రైతు సంతకాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి

3. రైతులు తప్పనిసరిగా బిల్ ( రశీద్ ) భద్రపరచుకోవాలి .
బిల్లును పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రపరచుకోండి. అవసరమైనప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుంది.

4. విత్తనాలు నాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోండి
స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి దిగుబడి ఇచ్చే, మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను నాణ్యమైనవి కొనుగోలు చేసుకోవాలన్నారు .

5. లైసెన్స్ లేని వ్యాపారుల నుండి కొనవద్దు
గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను కోరాలి లేనియెడల వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం రైతులు ఇవ్వాలన్నారు. గ్రామాలకు వచ్చి విత్తనాలు అమ్మే వారి నుండి అలా కొనుగోలు చేయడం ద్వారా మోసపోవచ్చు.

6. బీ.టీ. పత్తి విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారుగడ్డి మందు తట్టుకునే రకాలు’ అంటూ బీ.టీ. విత్తనాలు అమ్ముతున్నవారిని గుర్తించినపుడు వెంటనే వ్యవసాయ అధికారుల సమాచారం తెలపాలని సూచించారు ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు. తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్టపరంగాబాధ్యతవహించాల్సివుంటుంది సూచించారు.

ఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే, వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. రైతులు గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అధీకృత డీలర్ల వద్ద నుండి బిల్ తీసుకొని కొనుగోలు చేయగలరు.

### హిందూ సంఘాల ఆధ్వర్యంలో

# తిరంగా ర్యాలీ




**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 22):** ఆపరేషన్ సిందూర్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం దేశానికి గర్వకారణమని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ స భ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, పరిగి అసెంబ్లీ ఇన్చార్జ్ మారుతి కిరణ్ బూనేటి, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుండి కుంకచర్ల ప్రధాన చౌరస్తాకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క హిందువు సంఘటితంగా ఉండి దేశ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ఎన్నో మార్పులు సంభవించినప్పటికిని ప్రతి ఒక్క యువకునిలో హిందుత్వ భావజాలాలు విరజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజరి కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్, బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మహిపాల్ ముదిరాజ్, బందయ్య, మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 22):** సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శేరి రాంరెడ్డికి రూ. 58 వేలు న్యాయవాది నర్సింలు యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇడిగి లక్ష్మయ్య గౌడ్, కుమ్మరి రమేష్, పంచాయతీ సెక్రెటరీ కరుణాకర్ రెడ్డి, బోయిని కృష్ణయ్య, కుమ్మరి రమేష్, కుమ్మరి నర్సింలు, కుమ్మరి ఈశ్వయ్య తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిది పేదలకు వరం



**పూడుర్ మేజర్ న్యూస్ (మే 22):** సీఎం సహాయ నిధి పేదలకు వరం అని యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ మోయిన్ పాషా అన్నారు.గురువారం మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గౌతాపురం పాండుకు సీఎం సహాయ నిధి చెక్కు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాటం రామచంద్రయ్యతో కలిసి ఒక లక్ష 60 వేల చెక్కును అందజేయడం జరిగిందిరావడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పటేల్, భవానియాదయ్య,ఫయాజ్, ఖదీర్,ఇంతియాజ్,అజ్జు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### నాగసమందర్‌లో


# టిబి ముక్త అభియాన్ కార్యక్రమము




**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 22 ):** నాగసమందర్ పిఎచ్‌సిలో టిబి ముక్త అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి, రక్త పోతూ, ఎచ్ఐవి, దూమపానం, మధుమేహం తదితర వ్యాధులపై ప్రజా లకు ఆవాహన కల్పించారు. అవసరమైన వారికీ ఎక్స్ రే తీయించి స్ఫూర్తి టెస్టులు చేయించారు. ఇందులో భాగంగా 42 మందికి టెస్టులు చేయించా రు. ఈ కార్యక్రమంలో ఎంఓ మేఘన, సిఎచ్ఓ మహ్మదలి సూపర్వైజర్ జంగయ్య, ఉమా, ఎస్‌టిఎస్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్న డా. సంపత్

నూతన జంటలను ఆశీర్వాదించిన డాక్టర్



**వేడుకల్లో పాల్గొన్న సంపత్.**

**తాండూరు మేజర్ న్యూస్(మే 22)** తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల గురువారం నాడు జరిగిన పెండ్లి వేడుకల్లో తాండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు బీవీజీ పౌండేషన్ చెర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు. పలువురు నేతలు తదితరులతో కలిసి ఆయన శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వదువరులను ఆశీర్వాదించారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు డాక్టర్ సంపత్ కుమార్ బిజీబిజీగా గడిపారు.డాక్టర్ సంపత్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ నేత శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిందితుడి ఆచూకి తెలుపగలరు

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 22):**
కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన మసూద్ అనే వ్యక్తిపై అన్నదమ్ముల మధ్య జరిగిన ఘటనలో 2017లో కేసు నమోదు అయిందని ఎస్ఐ జీవి. సత్యనారాయణ తెలిపారు. అయితే కేసు నమోదైన మసూద్ కోర్టుకు హాజరు కాకుండా పరారీలో ఉన్నట్లు పరిగణిస్తూ గురువారం కొడంగల్ మున్సిఫ్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నిందితుడి ఆచూకీ తెలిస్తే కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో 8712670046 నెంబర్ కు తెలియజేయాలనీ ఎస్ఐ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 22): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిని ఇళ్ళులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడంతో గురువారం ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

★పులిమామిడిలో ఇందిరమ్మ ఇళ్లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్‌లతో కలిసి లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానూరి నరేందర్‌రెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, రమేష్, బానూరి గంగాధర్‌రెడ్డి, పాపగల్ల రవీందర్,బుక్క మహేందర్‌రెడ్డి, పాపగల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

★ కొత్తూరులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అబీబ్,పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి, గ్రామ అధ్యక్షులు పెరుమల్ల శేఖర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు మీగడ యాదగిరి, కానోజు జ్ఞానేశ్వర్, వేముల మైసయ్య, లబ్దిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

★తిమ్మాపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళులేని నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిర మ్మ ఇళ్ల 54 మంది లబ్దిదారుల ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్నాల ఈశ్వర్‌గౌడ్, పడిదే శ్రీకాంత్‌రెడ్డి,సన్నీళ్ల నర్సింహ, గానుగుపేట పరేషా,గానుగుపేట అంజయ్య,ఉండెల శ్రీను,గ్రామశాఖ అధ్యక్షులు అండెకార్ ఉదయ్‌కిరణ్, మహిళ నాయకురాలు వట్నాల శ్యామల,గానుగుపేట జంగమ్మ,




ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

★గుమ్మడవెల్లిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 41 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీశైలం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఎండెల బాబురావు సబావత్ గణేష్, ఏకుల మహేందర్ కురుమ, నాయకులు తాళ్ల నవీన్, గౌని కుమార్, దినేష్, తాళ్ల వెంకట్, యాదగిరి, కొంపల్లి కుమార్, అజులాపురం పాండుగౌడ్,కమాటి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# హిందువుల ఐక్యత...హనుమాన్ శోభాయాత్ర

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ








జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 22):హిందువుల ఐక్యతకు నిదర్శనంగా హనుమాన్ జన్మోత్సవ శోభాయాత్ర శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మామిడిపల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం నుండి వైభవంగా కొనసాగింది. హనుమాన్ శోభ యాత్రలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం ఇన్చార్జి అందేలా శ్రీరాములుయాదవ్, ఎడ్ల కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శోభ యాత్రను ప్రారంభించారు. హనుమాన్ శోభ యాత్ర ప్రారంభానికి ముందు శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాలి కమిటీ ఆధ్వర్యంలో మామిడిపల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ చాలీసా పారాయణం చేసి హిందూ బంధువులు ర్యాలీని నిర్వహించారు.హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా హనుమాన్ శోభాయాత్రకు హిందూ బంధువులు కాషాయ జెండాలు ప్రదర్శిస్తూ జైశ్రీరామ్, జై హనుమాన్, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో డీజే ఆట పాటలకు నృత్యాలు చేస్తూ హనుమాన్ భక్తులు హోరెత్తించారు. అడుగడుగునా కుల మతాలకు అతీతంగా హనుమాన్ భక్తులు హనుమాన్ జన్మోత్సవ ర్యాలీలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. కాషాయ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీల అలంకరణ శోభ యాత్రకు హిందూ బంధువుల జోష్ తో సందడి నెలకొంది. హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ మామిడిపల్లి నుండి ప్రారంభమై జల్ పల్లి, శ్రీరామ కాలనీ, వాంబే కాలనీ, పహాడీ షరీఫ్, రంగనాయకుల కాలనీ, దేవేందర్ కాలనీ మీదుగా మామిడిపల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా హనుమాన్ వ్యాయామశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ. హిందుత్వంపై జరుగుతున్న దాడులను ప్రతి హిందువు తిప్పి కొట్టాలని అన్నారు. దేశ భద్రత, సమగ్రతకు ఏకైక మార్గం హిందువుల ఐక్యతే అని అన్నారు. సనాతన ధర్మం, హిందు దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి హిందువుల బాధ్యత అని గుర్తు చేశారు. హనుమాన్ జన్మోత్సవ ర్యాలీలో యాతం పవన్ కుమార్ యాదవ్, చుక్క శివకుమార్, నిమ్మల నరేందర్ గౌడ్, ఎడ్ల వాసుదేవా రెడ్డి, విశ్వనాథ్ గౌడ్, ఈరంకి సందీప్ గౌడ్, మద్ది జగదీశ్వర్ రెడ్డి, లిక్కి విజేందర్ రెడ్డి, గొరిగే మల్లేష్, సురేష్, శ్రీకాంత్ గౌడ్, ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, గౌర మురళి కృష్ణ, కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, షేర్ సింగ్ యోగి, లాల్ సతీష్ గౌడ్, శాంత్ కుమార్, నందీశ్వర్, హిందూ బంధువులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మే 22): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గురువారం మండలంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల మూడోవార్డులో లబ్దిదారులకు ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగారెడ్డి, మునగని రాజు, కోటగల్ల రాజ్‌కుమార్, కోటగల్ల రంజిత్‌కుమార్, బాల్‌రాజ్,రామస్వామి, అర్జున్,స్వామి,మధుకర్, వార్డు ఆఫీసర్లు అశోక్,మల్లేష్, మనోహర్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డిని కలిసిన బిఎంసి మాజీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 22):బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని అదేవిధంగా నాగర్జున సాగర్ శాసనసభ్యులు కొందూరు జయవీర రెడ్డి లనీ మర్యాదపూర్వకంగా కలిసిన బిఎంసి మాజీ మేయర్ దంపతులు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాతా రెడ్డి బి ఎం సి నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి దంపతులిద్దరూ కలిసి మర్యాదపూర్వకంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ కుందూరు మాజీమంత్రి జానారెడ్డిని, నాగార్జున్ సాగర్ స్థానిక ఎమ్మెల్యే కోదూరు జయవీర్ రెడ్డి లను కలిసి పూల బోక్కేను అందజేసి శాల్వాతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా బొడ్రాయి పండుగ

**- ప్రత్యేక పూజలు చేసిన పామెన భీమ్ భారత్**



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 22 ) :షాబాద్ మండలం నాందార్ ఖాన్ పెట్ గ్రామంలో అంగరంగా వైభవంగా బొడ్రాయి, మైసమ్మ గ్రామదేవతల పునఃప్రతిష్ఠోత్సవం కనుల పండువగ నిర్వహించారు. జలాభిషేకం చేసేందుకు భక్తులు క్యూకట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీమ్ భరత్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ... అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు. బొడ్రాయి, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. గ్రామస్తు లు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి మొక్కు లు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమ వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్ గౌడ్, పద్మారెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ రాఘవేందర్, లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి జయమ్మ వెంకట్ రెడ్డి, పొన్న శేఖర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింధూర్ విజయోత్సవ ర్యాలీ

- తిరంగా యాత్ర ముగింపు
- మహిళ ఆర్మీ వీరత్వానికి సెల్యూట్
- గౌతాపూర్‌లో ముగింపు
- తిరంగా యాత్ర కన్వీనర్ పటేల్ సాయి రెడ్డి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 22:**
పహల్గం ఉగ్ర దాడిలో రగిలిపోతున్న భారత్ పాకిస్తాన్ పై ప్రతీకారం తీర్చుకొని -ఆపరేషన్ సిందూర్ 'అర్ధరాత్రి పాకిస్తాన్ ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడి చేసి 80 మంది టెర్రరిస్టుల ను మట్టి కలిపిన ఆర్మీ ఇవే మా సెల్యూట్ అంటూ గురువారం తాండూర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో ఆపరేషన్ సింధు విజయోత్సవ సందర్భంగా స్థిరంగా యాత్ర ముగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని స్థిరంగా యాత్ర కన్వీనర్ పటేల్ సాయి రెడ్డి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జనరల్ సెక్రెటరీ కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గంలో 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల ను వారి సావారాలను మట్టి కరిపించి హతమార్చిన సందర్భంగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ నేటితో ముగింపు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ చేసిన సాహసానికి దావత్ ప్రపంచం ప్రశంసాలు కురిపించాయని సూచించారు పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రమం ఇస్తే ఇలాంటివి మరెన్నో జరుగుతాయని సూచించారు ఇండియన్ ఆర్మీ అంటే ఏమిటో ప్రపంచానికి తెలిసి వచ్చిందని ఇది ఒక మోడీ నుండి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భద్రేశ్వర్, విజయ్ పటేల్, బిజెపి మండల పట్టణ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలు చేస్తున్న
# అక్రమ మైనింగ్‌పై ధర్నా

- రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చలో కరణ్ కోట్
- టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 22 :-**
కరణ్ కోట్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 18, 129 లో అక్రమంగా ఎకరాలలో మైనింగ్ కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు వెంటనే అక్రమ మైనింగ్ను ఆ పని ఏడల మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చలో కరణ్ కోట్ అని పిలుపునిచ్చిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరి పెట్ వీరేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో అక్రమంగా నపరాతి, సుద్ద, మైనింగ్ కొనసాగిస్తున్న కాంగ్రెస్ నేతలు వెంటనే మైనింగ్ ఆపి ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్న రాణి ఆరోపణ చేశారు అక్రమ మైనింగ్ ను ఆ పని ఎడల పెద్ద ఎత్తున తాండూరు నియోజకవర్గంలో పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమ మైనింగ్, ఉసుక దందాను ఇల్లీగల్ గా చేస్తున్న పనులను ఆపివేయాలని డిమాండ్ చేశారు గతంలో టిఆర్ఎస్ పై ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక ఆడింది ఆట పాడింది పాటగా అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు పది రోజులలో ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని, ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్...



**కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి.**

పరిగి. మేజర్ న్యూస్ (మే 22). మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, మహిళల ఆర్థిక స్థితి మెరుగవ్వడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పథకాలు సద్వినియోగం చేసుకుని జీవితంలో ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, ఎమ్మార్వో, కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్,భాస్కర్ రెడ్డి, శ్రీధర్, రహీం పటేల్, పెంటన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 22):** హనుమాన్ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్ బాలాజీ నగర్ లోని గీతా మందిరంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ మాలదారులు, భక్తులకు అన్నదానం చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

- మే 25న అహ్మద్ గూడా ఫేస్ వన్‌లో...
- సీఐటీయూ, లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**కీసర,మేజర్ న్యూస్(మే,22):**
కార్మికులు, సామాన్య ప్రజానీకం ఆరోగ్య సౌకర్యాల పట్ల అవగాహన పెంచే క్రమంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ), లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏ.ఎస్.రావు నగర్ మరియు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. మే 25 (ఆదివారం) ఉదయం దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడా ఫేస్ వన్ గ్రౌండ్ వద్ద ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు తెలిపారు.
ఈ శిబిరంలో కళ్ల పరీక్షలు (ప్లానెట్ ఆప్టికల్స్), దంత పరీక్షలు (డాక్టర్ దినేష్, పద్మసాయి డెంటల్ క్లినిక్), క్యాన్సర్ మరియు ఆర్థోపెడిక్ పరీక్షలు (కాయిన్ క్లినిక్, శ్రీ సూర్య హాస్పిటల్), డయాగ్నోస్టిక్ సేవలు (ఎల్ఎంఎన్ డయాగ్నెట్), చెవి-జుట్టు సమస్యల పరీక్షలు (ఇయర్ హెయిర్ జాప్), హెూమియోపతి చికిత్సలు (డాక్టర్ కేర్ హెూమియో) లాంటి విభాగాల్లో సేవలు అందించనున్నారు. అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ కూడా ఉంటుంది. విశిష్ట అతిథిగా ఏ. నాగమణి (కమిషనర్, దమ్మెగూడ మున్సిపాలిటీ), ముఖ్య అతిథిగా కే. శ్రీనివాస్ (సీఐ, కీసర పోలీస్ స్టేషన్), గౌరవ అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే. చంద్రశేఖర్ పాల్గొననున్నారు. ఈ శిబిరాన్ని స్థానిక ప్రజలు, కార్మికులు, మహిళలు, చిన్నపిల్లలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.

# సేవ కార్యక్రమాలకు
## ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- అన్నీ దానాలా కన్నా అన్నదానం గొప్పది
- మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ విట్టల్ నాయక్ వెల్లడి



అన్నదానం చేస్తున్న విట్టల్ నాయక్

**తాండూరు మేజర్ న్యూస్ :(మే 22)**
సేవ కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని. తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విట్టల్ నాయక్ పేర్కొన్నారు. అన్నీ దానాలా కన్నా అన్నదానం మహా గొప్పది అని ఆయన పేర్కొన్నారు హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని గురువారం నాడు తాండూరు టౌన్ లోని రైల్వే స్టేషన్ హనుమాన్ టెంపుల్ దగ్గర అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, వినాయక సూపర్ స్పెషలిటీ అస్పత్రి ఆధ్వర్యంలో ఈ అన్నదానం కార్యక్రమం చేశారు, ఈ సందర్బంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి అని అన్నారు, తాను మున్ముందు ఎన్నో సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానున్నట్లు విట్టల్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల బిల్లుల విడుదలపై రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**▶▶ రాష్ట్రవ్యాప్తంగా 12769 జిపిల బకాయిబిల్లులు 1200 కోట్లు ఉంటే కేవలం 153కోట్లు మాత్రమే విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం ▶▶ జి.పిలకు ఏ ప్రాధాన్యత ప్రకారం బకాయి బిల్లులు విడుదల చేశారో ప్రభుత్వం తేల్చాలి**

**▶▶ సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 22): యేడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతిల బకాయి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా విడుదల చేసి చేతులు దులుపు కుంటున్నట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12679 గ్రామ పంచాయతిలకు గాను 1200 కోట్ల బకాయి బిల్లులు ఉండగా ప్రభుత్వం కేవలం 153 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం లక్ష్మినర్సింహ్మారెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ స్పష్టత లేకుండ ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులను ఏ ప్రాధాన్యత ప్రకారం విడుదల చేసిందో స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు.తమ పదవి కాలంలో సర్పంచ్‌లు సొంత నిధులతో పాటు ప్రైవేటు వ్యక్తుల వద్ద లక్షల రూపాయల అప్పులు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు పూర్తిచేసి యేడాదిన్నర కాలంగా బిల్లుల కొరకు ఎదురుచూపుల్లో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా బిల్లులు విడుదల చేసి ప్రస్తుత మాజీ సర్పంచ్‌లను మరింత ఆందోళనకు గురిచేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టత కరువైందని, పెండింగ్ బిల్లులు ఎంత శాతం విడుదల చేశారో ప్రభుత్వం వివరించాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీల వారిగా బకాయిలు ఎన్ని, విడుదల చేసిన బిల్లులు ఎన్ని ,ఇంకా ఎన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలన్నారు. అంతేగాకుండ ప్రస్తుతం గ్రామపంచాయతీలలో పాలకవర్గాలు లేక ప్రజలు, అధికారులు అవస్థలు పడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు అనేక వ్యయప్రయాసలకోర్చి గ్రామపంచాయతీలను నడిపిస్తున్నారని లక్ష్మినర్సింహ్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు. జిపిలకు రావాల్సిన బకాయి బిల్లులతో పాటు పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో కూడ ప్రభుత్వం స్పష్టతనివ్వాలని లక్ష్మినర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. గ్రామాల వారీగా ఎస్‌డిఎఫ్, సిడిఎఫ్, ఎస్‌ఎఫ్‌సిల ద్వారా చేపట్టిన పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయో వెల్లడించి, ఇప్పటికి ఎంత శాతం బిల్లులు విడుదల చేశారో, మిగిలిన బిల్లులు ఎప్పటివరకు చెల్లిస్తారో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని చెప్తున్న ప్రభుత్వం అందాల పోటీలకు వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ , గ్రామాల్ని ఆదర్శముగా తీర్చిదిద్దిన తెలంగాణ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాక ఇప్పటికే ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా, రాష్ట్ర సర్పంచుల సంఘం ఏడాదిన్నర కాలంగా అనేక పర్యాయాలు పోరాటాలు చేసినా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఏళ్ళకి ఏళ్ళు సతాయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎల్.ఎన్.రెడ్డి ధ్వజమెత్తారు.పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతిలు, సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో స్థానిక సంస్థల నిర్వహణను అడ్డుకుంటామని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినర్సింహ్మారెడ్డి హెచ్చరించారు.

## 12 ఇంటర్ గురుకులాల ఏత్తివేత వెనక్కి తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్**




శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 22) 5 : రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్ధులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్ధులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు కార్యక్రమంలో కె.అనిల్, తరుణ్ పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన పట్నం అవినాష్ రెడ్డి

**- రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేత**



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 22 ) :గత మూడు రోజుల క్రితం వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై నగరంలోని బంజారాహిల్స్ వీరాంచి హస్పిటల్ లో చికిత్స పొందుతున్న చందన వెల్లి, చిన్న సోలిపేట్ గ్రామస్తులను గురువారం షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమ్మిత్తం రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు, చందనవెల్లి, సోలిపేట్ గ్రామాల మాజీ సర్పంచ్ లు కోలన్ ప్రభాకర్ రెడ్డి, బోరాంచ రాంచంద్రారెడ్డి, పార్టీ నాయకులు తదితరులున్నారు.

## డివైడర్ వలనే షాపుల్లోకి వర్షపు నీరు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి చంపాపేట్ లోని ప్రధాన రోడ్డుపై ఉన్న షాపుల్లోకి చేరిన వర్షపు నీరు.విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పలు షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షానికి లోతట్టు ప్రాంతమైనటువంటి డిమార్ట్ ఎదురుగా రెడ్డి కాలనీలోకి వర్షపునీరు ప్రవహిస్తూ మురికి కాలువ గుండా వర్షపు నీరు వెళ్ళేది. కానీ ప్రస్తుతం డివైడర్ వేసి దానిపై గ్రిల్స్ వేశారు అధికారులు. వర్షపు నీరు ప్రవహించేందుకు ఇలాంటి పైప్ లైన్లు వెయ్యలేదు. దీంతో భారీ వర్షం రావడంతో నీళ్లు వెళ్ళేందుకు దారి లేక షాపుల్లోకి వర్షం నీరు చేరుకుంది. కాగా అధికారులతో వెంటనే ఫోన్లో మాట్లాడి 24 గంటల సమయంలో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## గుంజల్ పహాడ్ గ్రామంలో బి సి సేన మహిళా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





జిల్లేడు- చౌదరి గూడెం:( మేబీ23): మండల పరిధిలోని గుంజాల్ పహాడ్ గ్రామములో గురువారం నాడు మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశు వుల ప్రశాంత్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ ఆనాటి నుండి ఈనాటి వరకు మన బి సి లకు అన్యాయం జరి గుతుంధని ఆయన తెలిపారు. నేటి సమాజంలో మనపిళ్ళలకు బావిషతులో న్యాయం జరుగ జరుగలంటే మహిళలు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ గ్రామములో అధ్యక్షురాలు గా బిస చిట్టెమ్మ, ఉపాధ్యక్షురాలు కల్లేపల్లి అలివేలు. వడ్ల సునీత, వడ్డే లావణ్య, కోశాధికారిగా కూర్వ సంధ్య లను ఏక గ్రీవంగ ఎన్నుకోన్నట్టు మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ తెలిపారు.

## గాలి గూడ, పెద్ద ఏలికిచర్లలో నీరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పరిశీలన





జిల్లేడు- చౌదరి గూడెం:( మే: 23): చౌదరి గూడెం మండల పరిధిలోని గాలి గూడ, పెద్ద ఏలికిచేర్ల గ్రామాలలో గురువారం నా డు స్థానిక ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో రెండు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన చేసి నట్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేస్తారు అని ఆయన చెప్పారు. ఈ రెండు గ్రామాలలో 50. కి పైన ఇళ్లు మంజూరు చేసిన మన ఎమ్మెల్యే శంకర్ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ ఇల్లు మొదటి విడత మాత్రమేనని ఆయన తెలిపారు. ఇంకా అర్హులందరికీ ఇళ్లు ఎమ్మెల్యే శంకర్ మంజూరీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ యాదగిరి. వడ్డే వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్‌ను అందజేసిన పోలీసులు

ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 22 )కడ్తాల్ మండలం వాసుదేవ్ పూర్ రాజీవ్ నగర్ తండాకు చెందిన మూడావత్ సరిత ఆమనగల్లు పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో ఇటీవల తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకుంది. విషయాన్ని ఆమె వెంటనే ఆమనగల్లు పోలీసులకు ఫిర్యాదు చేసినది. అందుకు స్పందించిన పోలీసులు సియఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకొని గురువారం బాధితురాలికి ఎస్ఐ సీతారాం రెడ్డి అందజేశారు. కేసులు చేదించిన కానిస్టేబుల్ రఘును అధికారులు అభినందించారు.

## భాగ్యరెడ్డి వర్మ కు ఘన నివాళి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతిని మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గురు వారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో భాగ్యరెడ్డి



చిత్రపటానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం రాకముందే సమాజంలో నెలకొని ఉన్న వివక్షతలు, అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

### అర్ధరాత్రి ఒకటిన్నరకు యువకుని ప్రాణాలకి ఊపిరి పోసిన యువశక్తి ఫౌండేషన్. మానవత్వంతో స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసిన కరుణాకర్ యువశక్తి ఫౌండేషన్ సేవలపై బాధితుల ప్రశంశలు

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి యువకునికి తెల్ల రక్త కణాలు దానం చేసి ప్రాణం పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన యువకుడు మల్లేష్ తెల్ల రక్త కణాలు పడిపోవడంతో పాలమూరు





జిల్లా ఆరోగ్య హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా వెంటనే అతనికి ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు ఎక్కించాలి లేకపోతే అతని ప్రాణాలకు ప్రమాదం అని డాక్టర్స్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవ్వడం చూసి గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ను ఆశ్రయించడం జరిగింది.ఎవరు దిక్కులేని వారికి యువశక్తి ఫౌండేషన్ మనవత్వ హృదయంతో స్పందించి ఫౌండేషన్ సభ్యులు అర్ధరాత్రి 1:30 నిముషాల కు తెల్ల రక్తకణాలు దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, మాజీ సర్పంచ్ సురేందర్, దేవేందర్,రక్తదాత కరుణాకర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంట్లో నుంచి వివాహిత అదృశ్యం

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతి నగర్ లో నివాసం ఉంటున్న వివాహిత మహిళ(22) కనిపించకుండా పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక సి ఐ కమలాకర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... శాంతి నగర్ కాలానికి చెందిన అన్వేష్ కుమార్ కు గత మూడేళ్ల క్రితం వివాహం అయ్యిందని వారికి ఒకటిన్నర వయసు ఉన్న పాప ఉందన్నారు. రోజు కూలీ చేసుకునే అన్వేష్ ఈ నెల 15వ తేదీ ఉదయం కూలికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంట్లో తన భార్య కనిపించలేదని అన్నారు. తన తల్లిదండ్రులను అడిగితే తమకు తెలియదని చెప్పడంతో మూడు నాలుగు రోజులు గా బంధువుల ఇండ్లలో, చుట్టు ప్రక్కల గ్రామాల్లో వెతికిన తన భార్య, కూతురు ఆచూకీ దొరక లేదని గురువారం పిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామ మాజీ ఎంపిటిసి దుబ్బన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత వారి స్వగృహన్నికి చేరుకుని పార్ధివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



డి.ఆర్.శ్రీధర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, పాతపాలెం ఆనంద్ గౌడ్,ఆనంద్, సి.కే.రంగన్న, సుదర్శన్, భీసన్న, కర్రెప్ప, పవన్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 26న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పర్యటన.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలో ఈనెల 26న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు





ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో. అధికారులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ శంషుద్దీన్

**చారకొండ: మేజర్ న్యూస్ :** రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటామని ఎస్ఐ శంషుద్దీన్ అన్నారు. గురువారం



మండల కేంద్రంలో ని జడ్చర్ల-కోదాడ జాతీయ రాహదారిపై వాహనాలను తనిఖీ చేసి వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన పత్రాలు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్సు, నెంబర్ ప్లేట్ తదితర పత్రాలను వెంట తెలచ్చుకోవాలని అన్నారు. ద్విచక్ర, ఫోర్ విల్లర్ వాహనదారులు హెల్మెట్, సీటుబెల్టు తప్పనిసరిగా దరించాలని అన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ ఆంజయ్య, కానిస్టేబుళ్లు వేణు, ఏడుకొండల్ రెడ్డి, మహేష్, సరిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ ప్రారంభమైనవి: కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ గారు తెలిపారు.కళాశాలలో విద్యార్థులకి ఎం.పి.సి ,బి.పి.సి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం ,సి.ఇ.సి, ఎచ్.ఇ.సి తెలుగు మీడియం తో పాటు ఇటీవలే తెలంగాణ ఇంటర్మీడియట్



విద్యా శాఖ నూతనంగా ఎం.ఇ.సి గ్రూపుకు అనుమతులు ఇవ్వటం జరిగింది.కావున ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసారు.

### అలేఖ్యను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని మిత్రుడు నాగరాజు కూతురు ఈ అలేఖ్య కష్టపడి చదివి ఇరిగేషన్ శాఖలో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా ఉద్యోగం తెచ్చుకున్న సందర్భంగా ఆ మీ ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో మంచి మార్కులను సాధించిన విద్యార్థులను, మరియు ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్న యువతీ యువకులను అభినందించి మిగతా వారికి స్ఫూర్తి కలిగించడమే మా యొక్క లక్ష్యమని విద్యార్థులు చెడు అలువాట్లకు దూరం చేసుకుని అలేఖ్య లా కష్టపడి ప్రభుత్వ, మరియు ప్రైవేటు ఉద్యోగాలు తెచ్చుకుని వారి వారి తల్లిదండ్రులు కష్టాలను దూరం చేయాలని ఆశిస్తున్నామని అలాగే వనపర్తి జిల్లాకు యువతి,యువకులు మంచి పేరు తీసుకురావాలని పైకి వేదిక ఎప్పుడు కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కుటుంబ సభ్యులు, ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, విజేత రాములు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, కురుమూర్తి, యమదుగ్గి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేసుకోవాలి : ఏఈవో అనూష

**చారకొండ: మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రతి రైతు పార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని ఏఈవో అనూష అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాయిపల్లిలో మొబైల్ ద్వారా



ఆన్లైన్లో రైతుల వివరాలను నమోదు చేశారు. ఈసందర్భంగా ఏఈవో అనూష మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న విశిష్ట సంఖ్యను పొందడానికి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ చేయబడిన మైబెల్ నంబర్ ను తీసుకోనివచ్చి రిజిస్ట్రీ చేసుకోవాలని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నాలుగురు మృతి

**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడిజిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఎంఏ సుభాన్. గద్వాల జిల్లా



కేంద్రంలోని బీసీ కాలనిలో నివాసం ఉంటున్నారు నిన్న కర్ణాటక రాష్ట్రంలో స్కార్పియో కారు ప్రమాదం జరిగి ఒకే కుటుంబానికి చెందిన తెలుగు భాస్కర్ భార్య పవిత్ర, కుమార్తె జ్యోత్స్న, కుమారుడు అభిరామ్ మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే అదేశాలు మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాల కు పూలమాల వేసి,నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్ మురళి శ్రీను, సాయి శ్యామ్ రెడ్డి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు, నవీన్ రెడ్డి ధర్మ నాయుడు సంగాల నర్సింహులు దౌలన్న, వీరేష్, చంటి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్

**గద్వాల మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో కారు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి. భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్, జ్యోత్స్నతో పాటు కారు



డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలతో బయటపడ్డా విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత..పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. గద్వాల పట్టణంలోని బీసీ కాలనీలో వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,కోటేష్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్,పాతపాలెం ఆనంద్ గౌడ్, దడవాయి నర్సింహులు,బిల్డర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి

**ధరూర్ మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో కారు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్



మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి. భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్, జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలతో బయటపడ్డా విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి గద్వాల పట్టణంలోని బీసీ కాలనీలో వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఆర్థిక సహాయంగా ఇరవై వేల రూపాయలు అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 22 ):** దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం హాలు నందు సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906–1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

# జిల్లాలో గ్రామ పాలనా అధికారుల పరీక్షల నిర్వహణ పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మే 22): జిల్లాలో గ్రామ పాలనా అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాటు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారము తన చాంబర్లో సంబంధిత అధికారులతో గ్రామా పాలనా అధికారుల పరీక్షల నిర్వహణపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, జిల్లా లో 25 వ నాడు ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల (బాలుర ) వికారాబాద్ నందు పరీక్ష నిర్వహించ బడుతుందని , ఉదయం 10 .30 గంటల నుండి మద్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరుగకుండ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశము లో ఆర్ డి ఓ వాసు చంద్ర, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి,ఏ ఓ పర్వీన బేగం, సుపరిన్డేన్టెంట్ నేమత్ హాలి, తహసిల్దార్ లక్ష్మి నారాయణ, ఇ డి ఎం మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడును సాధ్యం




రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు.

**ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 22 )**

పంట మార్పిడితో అధిక దిగుబడులను సాధ్యమని, ఒకే పంటను పదేపదే వేయడంతో తక్కువ దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్మల, సుచరితాదేవి లు చెప్పారు. గురువారం ఆమనగల్లు మండలంలోని చింతలపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆధునిక వంగడాలు సాగు చేయాలని నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఫర్టిలైజర్ వాడకాన్ని తగ్గించి వివిధ పంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

రాయితీపై ప్రభుత్వం అందించే విత్తనాలు, సబ్సిడీ యంత్రాలు ట్రాక్టర్, డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కల్పించారు. మొక్కజొన్న, కంది, జొన్న, శనగ లాంటి పంటలు సేద్యం చేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, విస్తరణ అధికారి కేదర్, యూనివర్సిటీ విద్యార్థి స్వప్న శ్రీ, రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కుటుంబాలలో సంతోషం



నేదునూరులో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్న్యూస్(మే 22): కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాలలో సంతోషం నిపిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నేదునూరులో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చే సిన ఇందిరమ్మ ఇళ్లకు మండల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షులు ఎండి అఫ్జల్బేగ్,పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, నాయకులు, లబ్దిదారులతో కలిసి ముగ్గులు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదలకు సొంతిటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్రెడ్డి లక్ష్యమని అన్నారు. ఇండ్లు మంజూరు చేసినందుకు సీఎంకు, మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లబ్దిదారులు అంకగళ్ల మంజుల, పరికిటి బచ్చమ్మ, అంగోత్ మమత, శివాని,సుగుణమ్మ, నాయకులు వరికుప్పల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను వేధిస్తున్న ఇటుక బట్టి యజమాని

- తోకల మాధవరెడ్డిపై కేసు నమోదు
- కలెక్టర్ ఆదేశంతో కదిలిన యంత్రాంగరౌ ఏడుగురు బాల కార్మికులు గుర్తింపు



ఇటుక బట్టీ లో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్న అదుకారులు

**శామీర్పేట్, మేజర్ న్యూస్ (మే 22):** మేడ్చల్ జిల్లా మూడు, చింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో ఇటుక బట్టి నిర్వహిస్తున్న తోకల మాధవరెడ్డి ఒడిశా రాష్ట్రానికి చెందిన 28 కుటుంబాలను పనిచేయడానికి ఒప్పందం కుదుర్చుకుని తీసుకొచ్చాడు. అయితే ఇటుక బట్టీలో పని చేసే ఓ వ్యక్తి తన సొంత రాష్ట్రమైన ఒడిశాకు వెళ్లి, ఇటుక బట్టి యజమాని మాధవరెడ్డి బాల కార్మికులను పనిచేయించాడని, కార్మికులను నిత్యం వేధించాడంటూ ఓ స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించాడు.

ఆ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లేబర్ అధికారులు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులతో కలిసి ఈ విషయాన్ని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు మూడు చింతలపల్లి తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కలిసి ఇటుక బట్టీలో విచారణ చేపట్టారు.విచారణలో మొత్తం 28 కుటుంబాలకు చెందిన సుమారు 92 మంది ఉన్నట్లు, వీరిలో ఏడుగురు బాల కార్మికులు, ఇద్దరు బాండెడ్ లేబర్లు పనిచేస్తున్నట్లు గుర్తించారు.

ఈ ఘటనపై ఇటుక బట్టి యజమాని తోకల మాధవరెడ్డి పై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అలాగే, అక్కడ పనిచేస్తున్న వారందరినీ వారి స్వరాష్ట్రాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.


ఈ పరిశీలనలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయికుమార్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇంతియాజ్, శామీర్పేట్ తహసీల్దార్ యాదగిరి రెడ్డి, సీఐ శ్రీనాథ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి

# చతుర్ధ వార్షికోత్సవ ఉత్సవాలు

- మూలవిరాట్ కీ డ్రైఫ్రూట్స్ అలంకరణతో దర్శనం స్వామి






బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 22): మీర్ పేట్ బాలాజీ నగర్లో పంచ ముఖ ఆంజనేయ స్వామి చతుర్థి వార్షికోత్స ఉత్సాహాలు మూడు రోజుల నుండి అంగారంగ వైభవంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్ 28వ డివిజన్ జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచముఖ శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి చతుర్థ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన అతిథులు వేద పండితులతో ఆశీస్సులు పొందిన వారికి తీర్థ ప్రసాదాలు పండితులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మీర్ పేట్ కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్, మేనేజర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మాజీ తాజా కార్పొరేట ర్లు ఇంద్రావత్ రవి నాయక్, కరుణానిధి, జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి కుటుంబ సమేతగా ప్రత్యేక పూజల్లో స్వామివారి ఆశీస్సులు పొందారు.